epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 113 | బుధవారం | 18.09.2024





### తెలంగాణ పథకాలు

# దేశానికే ఆదర్శం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

2లో..



## కొమ్మూరికి అసమ్మతి సెగ

- అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల రచ్చ
- వేదిక దిగిన డీసీసీ ప్రెసిడెంట్

3



## నల్ల చట్టాలను రద్దు చేయించాం

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, సికార్ ఎంపీ అమ్రారాం
- ముగిసిన తెలంగాణ రైతాంగ పోరాట వక్షోత్సవాలు



# మన పథకాలు దేశానికే ఆదర్శం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిస్తున్నాయని ప్రభుత్వ విప్, అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ అమరవీరుల స్థూపానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. తదనంతరం ముఖ్య అతిథి జాతీయ జెండాను ఎగువేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమంపైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. జనగామ జిల్లాలో 15 ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు జిల్లాలో కోటి మందిపైగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు



తెలిపారు. 43,793 మంది రైతులకు రూ.330 కోట్ల రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు తాము కృత నిశ్చయంతో పనిచేస్తామని ఆయన వివరించారు.

## ఆకట్టుకున్న ప్రదర్శనలు

అనంతరం మైత్రేయ కళా క్షేత్రం జనగామ చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ధర్మకంచ జడ్పీహెచ్ఎస్, జనగామ జడ్పీహెచ్ఎస్ (బాలికలు), పెంబర్తి ఎంజేపీటీ (బాలికలు) దేశభక్తి గేయాల నృత్యాలు వీక్షకులను అలరించాయి. ఇటీవల కరెంట్ షాక్‌తో మృతి చెందిన తరిగొప్పుల మండలానికి చెందిన జాటోతు వీరయ్య అతని కుటుంబానికి రూ.రెండు లక్షల చెక్‌ను అందించడమే గాక ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4 లక్షల చెక్‌ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలను ముగించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రభుత్వ విప్‌ను కలిసిన బచ్చన్నపేట నేతలు

**బచన్నపేట, మన చౌరాస్తా :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బచ్చన్నపేట యూత్ టౌన్ అధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో కంటెం కర్ణాకర్, నరేష్, మచ్చ సందీప్ కుమార్, అజయ్,భాస్కర్, అందె సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



Local News

# కొమ్మూరికి అసమ్మతి సెగ

- అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల రచ్చ
- వేదిక దిగిన డీసీసీ ప్రెసిడెంట్



**జనగామ, మన చౌరాస్తా :** డీసీసీ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అసమ్మతి సెగ తాకింది. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినో త్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో పాటు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వేదికపై కూర్చున్నారు. విప్ ప్రసంగిస్తున్న సమయంలో సొంత పార్టీకి చెందిన నేతలు ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, లింగాజీ, కంచ రాములు నిబంధనలకు విరుద్ధంగా స్టేజ్‌పై కొమ్మూరి ఎలా ఉంటారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొమ్మూరి వర్గంతో పాటు అసమ్మతి వర్గం నాయకులకు గొడవ జరిగింది. చివరకు వేదికపై ఉన్న ప్రతాప్ రెడ్డి కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచన మేరకు పైనుంచి దిగి కిందికి వచ్చి కూర్చున్నారు.

### వారిని బహిష్కరించాలి..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించిన కాంగ్రెస్ నేతలైన వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్‌ను పార్టీ బహిష్కరించాలని నియోజకవర్గంలోని వివిధ మండలాలు అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మనాన్ని చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూ రికి వ్యతిరేకంగా పనిచేయడమే కాకుండా, జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చెప్పిన విధంగా ఆ ఇద్దరు నేతలు పనిచేస్తున్నారని అందులో ఆరోపించారు.



# నల్ల చట్టాలను రద్దు చేయించాం

**– సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, సికార్ ఎంపీ అమ్రారాం**



**జనగామ, మన చౌరాస్తా :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాట స్ఫూర్తితోనే దేశంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పార్లమెంటులో రద్దు చేయించగలిగామని రాజస్థాన్‌లోని సికార్ ఎంపీ, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు అమ్రారాం పేర్కొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాట పక్షోత్సవాల ముగింపు బహిరంగ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాట పురిటి గడ్డను చూసి నా హృదయం పులకించిపోయిందని కొనియాడారు. రైతాంగ పోరాటాలు విద్యార్థి యువజన మహిళా శ్రామిక పోరాటాలు జరిగిన గడ్డ రాజస్థాన్ సికార్‌లో బీజేపీని ఓడించి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ప్రపంచ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో వీర తెలంగాణ సాయుధ పోరాటం లిఖించబడిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తితోనే కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను చట్టాలను వ్యతిరేకించి దేశ వ్యాప్తంగా ఉద్యమం ఉధృతంగా కొనసాగిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణ రైతాంగం పాల్గొన్నారని తెలిపారు. రైతులు తలచుకుంటే నల్ల చట్టాలనే కాదు.. నరేంద్ర మోడీని కూడా విసిరి వేసే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఎర్రజెండా రాజ్యం వస్తేనే దేశంలో ప్రజల బతుకులు మారుతాయన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూబీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించడం సిగ్గుచేటన్నారు. రజకారులను తరిమికొట్టింది, భూస్వాములను తరిమికొట్టింది, రక్త తర్పణ చేసింది కమ్యూనిస్టు యోధులేనని గుర్తు చేశారు. నిజం నిప్పులాంటిది చరిత్రను వక్రీకరించే మతోన్మాదులకు ప్రజా క్షేత్రంలో ఎప్పటికైనా గుణపాఠం తప్పదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్, ఎం శోభన్ నాయక్, పుప్పాల శ్రీకాంత్, యాటల సోమన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, బూడిద గోపి, ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, ఎం రమేష్, బోడ నరేందర్, పోతుకునూరి ఉపేందర్, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా అనంత పద్మనాభ స్వామి వ్రతం

అనంత చతుర్ధశి సందర్భంగా మంగళవారం నల్లగొండ జిల్లాలోని శ్రీనగర్ కాలనీలో అనంత పద్మనాభ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. 16 రకాల వంటలను స్వామివారికి నైవేద్యం సమర్పించి, అనంతరం వాయినాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి వెంకటేశ్వర్లు, రాధిక, రమ, నిర్మల, పుష్ప, ప్రీతి, ధనలక్ష్మి, భార్గవి వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

**- నల్లగొండ, మన చౌరాస్తా**



## బచ్చన్నపేటలో జెండా ఆవిష్కరణ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి మాట్లాడుతూ నాటి రాచరికం పాలన నుంచి తెలంగాణ ప్రాంత విముక్తి కోసం తొలి విడత ఉద్యమాలు ఎన్నో జరిగాయన్నారు. సోనియా గాంధీ జన్మదిన కానుకగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఎన్నో పోరాటాల ఫలితం తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రజాసంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీల ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు.

### మండల కేంద్రంలో..

**బచ్చన్నపేట :** ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో భాగంగా బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కోడూరి మాత్మ చారి, నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, జిల్లెల సిద్ధారెడ్డి, వంచ వెంకట్ రెడ్డి, జంగిటి నరేష్, ఎండి గౌస్, మోహన్ రెడ్డి, సుధాకర్ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పోచంపెల్లి నాగరాజు, నాయకులు కంటెం కరుణాకర్, మచ్చసందీప్ కుమార్, అజయ్, భాస్కర్, అందె సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.

### చేర్యాల మండలంలో...

**చేర్యాల :** చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ఎల్.శ్రీను, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇంచార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులుతో పాటు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్, పలువురు కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అందుకే..బాలీవుడ్‌కు నో..!

## ఆసక్తికర విషయం చెప్పిన రమ్యకృష్ణ

మన చౌరాస్తా, సినిమా : 2015 సంవత్సరంలో ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.650 కోట్ల వసూళ్లు రాబట్టింది. అప్పటికి అదే పెద్ద రికార్డ్. ఆ తర్వాత రెండేళ్లకు 2017లో ఈ చిత్రానికి సీక్వెల్ 'బాహుబలి 2' వచ్చింది. వసూళ్ల పరంగా ఈ సినిమా చరిత్ర సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ.1,788 కోట్ల కలెక్ట్ చేసి తెలుగు సినిమా స్థాయి పెంచేసింది. ఈ సినిమాతో ప్రభాస్ పాన్ ఇండియన్ స్టార్ అయ్యాడు, అయితే ఈ సినిమా ప్రభాస్ కు ఎంత పేరు వచ్చిందో మరో నటికి కూడా అంతే పేరు వచ్చింది. ఆమె ఎవరో కాదు ఈ సినిమాలో శివగామి దేవిగా నటించిన రమ్యకృష్ణ. ఈ సినిమా తర్వాత రమ్య క్రేజ్ మరింత పెరిగింది. అప్పటికే టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించిన ఆమె.. సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి అడపాదడపా సినిమాలు చేస్తూ వచ్చింది . కానీ శివగామిగా ఆమె చేసిన పాత్ర ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ సినిమాతో ఆమెకు మంచి పాపులారిటీ వచ్చింది. అయితే అంతకు ముందు రమ్యకృష్ణ సౌత్‌తో పాటు బాలీవుడ్ సినిమాల్లో కూడా నటించింది. అయితే కొంతకాలం తర్వాత హిందీ చిత్ర పరిశ్రమకు దూరమయ్యారు. 1983లో 'వెళ్లై మనసు' అనే సినిమా విడుదలైంది. ఈ సినిమాతో రమ్య తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. ఇది తమిళ్ సినిమా. ఆ తర్వాత భలే మిత్రులు సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది రమ్యకృష్ణ. ఆ తర్వాత ఆమె మలయాళం, కన్నడ భాషా చిత్రాలలో కూడా కనిపించింది. అలాగే 1988 సంవత్సరంలో రమ్య తన తొలి హిందీ సినిమా చేసింది. 1988లో ఫిరోజ్ ఖాన్, రాజేష్ ఖన్నా, అమ్రిష్ పూరి నటించిన 'దయావాన్' అనే చిత్రం విడుదలైంది. ఈ సినిమా ద్వారా రమ్యకృష్ణ బాలీవుడ్‌కి పరిచయం అయ్యింది. ఇందులో ఆమె డ్యాన్సర్ పాత్రలో కనిపించింది. ఆ తర్వాత ఈ సీనియర్ బ్యూటీ అమితాబ్ బచ్చన్ , గోవిందాల 'బడే మియాన్ చోటే మియాన్' అలాగే షారుఖ్ ఖాన్ 'చాహత్' వంటి అనేక హిందీ చిత్రాలలో నటించింది. ఆ తర్వాత అనుకోకుండా హిందీకి దూరం అయ్యింది. దీని గురించి గతంలో ఆమె మాట్లాడుతూ.. హిందీ చిత్రసీమలో తన సినిమాలేవీ పెద్దగా ఆడలేదని, అయితే అప్పటికే తాను తెలుగు సినిమాల్లో స్టార్ గా మారిపోయానని అని చెప్పింది. తెలుగు సినిమాని వదిలి బాలీవుడ్‌లో చేసే రిస్క్ తాను తీయను అని అందుకే బాలీవుడ్‌కి దూరంగా ఉంటున్నా అని ఆమె అన్నారు. ఏ ఇండస్ట్రీలో అయినా సక్సెస్ ఫుల్ సినిమా ఇవ్వడమే ముఖ్యమని, తెలుగులో ఇస్తున్నానని, తెలుగులో హాయిగా ఫీల్ అవుతున్నానని రమ్యకృష్ణ చెప్పకొచ్చారు.